క్లుప్తంగా

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు దివ్యాంగులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పరికరాలు అందించడం జరుగుతుందన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఇంద్రవెల్లి: మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 18న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పుష్పలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమ నివేదికలతో ఉదయం 11:30 గంటలకు హాజరు కావాలని కోరారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

గుడిహత్నూర్: తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల కోసం ఈనెల 25 వరకు టీఎస్ మోడల్ స్కూల్స్ వెబ్‌సైట్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

శనగ పంట కొనుగోలు చేయడం హర్షణీయం

ఆదిలాబాద్‌టౌన్: రైతులు పండించిన శనగ పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం హర్షణీయమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో 23,720 మంది రైతుల నుంచి 3 లక్షల 77 వేల 747 క్వింటాళ్ల శనగ పంటను ఎంఎస్‌పీ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 30 శాతం పంటను కొనుగోలు చేసి రూ.77కోట్లు చెల్లించిందని, రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం పంట కొనుగోలు చేసి రూ.134 కోట్లు చెల్లించడం జరిగిందని వివరించారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

నేరడిగొండ: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ లాలు అన్నారు. మంగళవారం మండలంలోని వడూర్ గ్రామంలో ఎంపీపీ రాథోడ్ సజన్ నిధులతో బోర్‌వెల్ వేయించారు. వడూర్, బుగ్గారం(బి), సవర్గాం గ్రామాల్లో బోర్‌వెల్ వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫయ్యాజ్, గ్రామస్తులు గాదె శంకర్, ఎర్రల్ల చంద్రశేఖర్, ముఖ్తియార్, మోయినొద్దీన్, నిసార్ పాల్గొన్నారు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి గ్రామస్తులు



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కజ్జర్ల గ్రామస్తులు

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపానికి రూ. 30 లక్షలు మంజూరు చేయాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కోరారు. మంగళవారం నిర్మల్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మాజీ రాష్ట్ర కార్యదర్శి దేవారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రమేశ్



నియామక పత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రావు

ఆదిలాబాద్‌రూరల్: పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బేత రమేశ్ నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లోని నారాయణగూడలో నిర్వహించారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాష్ట్ర తెలంగాణ అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావులు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటూ నియామక పత్రాలు అందజేశారు.

బాలికలకు ఆపన్నహస్తం

ఆదిలాబాద్‌టౌన్: ఆదివాసీ విద్యార్థికి దుర్గం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దుర్గం శేఖర్ ఆపన్నహస్తం అందించారు. ఇటీవల ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని వేణునగర్‌కు వెళ్తున్న ఆయనకు పశువులు మేపుతూ ఇద్దరు బాలికలు కనిపించారు. చదువుతోనే పిల్లలకు భవిష్యత్ ఉంటుందని వారి తల్లిదండ్రులకు సూచించడంతో పాటు విద్య శాఖ అధికారులతో మాట్లాడి కేజీబీవీలో చేర్పించారు. వారికి అవసరమైన నోట్ పుస్తకాలు, దుస్తులు అందజేశారు.

వేసవి దుక్కులతో ప్రయోజనం

- భూసారం పెరుగుదల
- కనిపించని తెగుళ్ల ప్రభావం
- అవగాహన కల్పిస్తున్న వ్యవయాధికారులు



ట్రాక్టర్‌తో పనులు చేయిస్తున్న రైతు

నేరడిగొండ: వేసవిలో రైతులకు అసలు పనులు లేవనుకుంటారు. పొలం పనులు చేపట్టాల్సింది వేసవిలోనే. తొలకరి మొదలయ్యే ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటి నుంచే సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది. వేసవిలో చేసుకునే పొలం పనులతోనే పంటల పెరుగుదల, దిగుబడి ఉంటుంది. వేసవిలో చేపట్టాల్సిన పనులపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

లోతు దుక్కులతో మేలు..

దుక్కులు దున్నేందుకు సరిపడా తేమ ఉన్న పొలాల్లో ట్రాక్టర్లు, ఎద్దుల నాగళ్లతో లోతుగా దున్నాలి. సుమారు 9 అంగుళాలకు తగ్గకుండా దుక్కులు దున్నినప్పుడు నేలపై పొరల్లో ఉండే పురుగులు, తెగుళ్లను ఆశించే పురుగులు చనిపోయే అవకాశం ఉంటుంది. నేలలో దాక్కునే క్రిమికీటకాలు ఎండల బారిన పడి నశిస్తాయి. లోతు దుక్కులు చేసుకుంటే తొలకరి వర్షానికి విత్తనాలు విత్తుకుంటూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

పశువులు, గొర్రెల మంద..

రైతులు ఎద్దులు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలను రాత్రుళ్లు పొలంలో మందలు పెట్టేవారు. పశువుల మలమూత్రాలు పొలంలో చేయడం సేంద్రియ ఎరువుగా మారి పంటలకు ఉపయోగపడేవి. దీంతో రైతులకు ఎరువు ఖర్చు తక్కువగా ఉండేది. ప్రస్తుతం పశువులు తగ్గిపోవడంతో పంటలకు సేంద్రియ ఎరువు వాడకం తగ్గింది. ప్రస్తుతం రైతులు వేసవిలో పంట చేలు, పొలాల్లో గొర్రెల మంద పది రోజుల పాటు ఏర్పాటు చేసుకుంటే మంచి సేంద్రియ ఎరువు లభిస్తుంది. ఎరువు ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది.

కలుపు నివారణ..

వేసవి దుక్కులతో పంట పొలంలో కలుపు నివారించుకోవచ్చు. పొలంలో ఎక్కువగా తుంగ, గరిక, ఒలిపిడి వంటి కలుపు మొక్కలతో రైతులకు నష్టం ఏర్పడుతుంది. వేసవి దుక్కులు దున్నుకోవడం వల్ల కలుపు మొక్కల వేర్లు కాయలు దుబ్బలు పెకిలిపోయి బయటకు వచ్చి ఎండకు ఎండిపోతాయి. ఎండిపోయిన వేర్లు కాయలు, దుంపలను ఏరివేస్తే మంచి ఫలితం ఉంటుంది.

దిగుబడి పెరుగుతుంది



వేసవి దుక్కులతో వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి. లోతుగా దుక్కులు దున్నుకునేందుకు ఆసక్తి చూపాలి. వేసవి దుక్కులతో పొలంలో చీడ, పీడ పురుగులు నశించి పంట దిగుబడి పెరుగుతుంది. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

– బీర్రు భాస్కర్, మండల వ్యవసాయాధికారి, నేరడిగొండ

ఘనంగా డెంగీ నివారణ దినోత్సవం

నార్నూర్: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీ నుంచి గాంధీచౌక్ వరకు వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ.. డెంగీ రాకుండా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి పెరుగుతుందన్నారు. కిటికిలకు, తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ చౌహాన్, హెచ్‌ఈ నాందేవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నిల్వ నీటిని పారబోస్తున్న వెద్యాధికారి

తాంసి: ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. మంగళవారం డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా భీంపూర్, వడూర్, లీమ్‌గూడ గ్రామాల్లోని ప్రజలకు దోమల వ్యాప్తి, వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటింటా తిరుగుతూ.. ఇంటి పరిసరాల్లోని నిల్వ ఉంచిన నీటిని పారబోయించారు. దోమకాటుతో మలేరియా, డెంగీ, మెదడువాపు, బోధకాలు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, ఏఎస్ఎం సరస్వతి, సుజాత, నఫీసా పాల్గొన్నారు.

డెంగీ నివారణకు కృషి చేయాలి

నేరడిగొండ: డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రాథోడ్ రాజు అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. రానున్న వర్షాకాలంలో డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలు, గర్భిణులు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఈవో హరికుమార్ గౌడ్, ఏఎస్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తాంసి: ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. మంగళవారం డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని భీంపూర్, వడూర్, లీమ్‌గూడ గ్రామాల్లోని ప్రజలకు దోమల వ్యాప్తి, వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటింటా తిరుగుతూ.. ఇంటి పరిసరాల్లోని నిల్వ ఉంచిన నీటిని పారబోయించారు. దోమకాటుతో మలేరియా, డెంగీ, మెదడువాపు, బోధకాలు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, ఏఎస్ఎం సరస్వతి, సుజాత, నఫీసా పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

గుడిహత్నూర్: క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదర్శ పాఠశాల మైదానంలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో రాణిస్తూ మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పతంగే బ్రహ్మనంద్, తహసీల్దార్, ఎంపీడీవో సునీత, ఎంఈవో నారాయణ, ఎంపీవో లింగయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

క్రీడలతో మానసికోల్లాసం

నార్నూర్: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఆర్డీవో సురేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల కళాశాల మైదానంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలను ఆయన పరిశీలించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఆర్కా మోతిరాం, ఎంపీడీవో రమేశ్, డీటీ అమృత్‌లాల్ పాల్గొన్నారు.

‘అభివృద్ధికి దూరంగా మంగ్లీ గ్రామం’

అదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని వాన్‌వాట్ పరిధిలోని మంగ్లీ గ్రామంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకి ఆనంద్‌రావ్ అన్నారు. మంగళవారం గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మంగ్లీ గ్రామానికి వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో అక్కడి ప్రజల ఓట్లను వేసుకున్న ఎమ్మెల్యే జోగు రామన్న ఎందుకు మౌలిక వసతులు కల్పించడం లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ఆదివాసీ గిరిజన ఓటర్లు ఎమ్మెల్యే జోగు రామన్నకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్రం భీంరావ్, నాయకులు చిత్రు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆనంద్‌రావ్

సభను విజయవంతం చేయండి

బోథ్: ఆదివాసీలను అన్యాయంగా మతమార్పిడి చేస్తున్నారని, వాటిని అరికట్టేందుకు ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో ఈనెల 29న బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కడప నగేశ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. అలాగే లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు రామెల్లి భోజన్న, కురుమే రాజన్న, కార్యదర్శి దుర్వ విశ్వేశ్వర్, కొమ్రం యాదవ్, పెందుర్ అనిల్ కుమార్, పెందుర్ అమృత్‌రావు, భగవంతురావు, తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి చైతన్య యాత్ర...

ఉట్నూర్‌రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఈనెల 25న ప్రారంభం కానున్న నేతకాని మహార్ రాజకీయ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని నేతకాని మహార్ సమన్వయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి గంగేశ్, జిల్లా అధ్యక్షుడు జాడి కేశవ్‌లు కోరారు. మంగళవారం ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. దుర్గం ట్రస్ట్ చైర్మన్ నేతకాని సంఘం సీనియర్ నాయకులు దుర్గం శేఖర్‌తో పాటు జనగాం నరేశ్, దుర్గం అశోక్‌లు యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలో 12 లక్షల జనాభా ఉన్నప్పటికీ ఎలాంటి గుర్తింపు లేదన్నారు. దుర్గం మల్లేశ్, భక్తు రాజన్న, సురేశ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

బోథ్: మండలంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపీటీసీ షేక్ రజియా బేగం, నాసర్ అహ్మద్‌లు స్థానిక షాదీఖానాలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. 35 మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను సత్కారించారు.

ఆర్థిక సాయం

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న నల్ల సతీశ్‌కుమార్‌కు మునిగిల పరివారం సభ్యులు మంగళవారం రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భక్తులకు తాగునీటి వసతి

నార్నూర్: మండల కేంద్రంలోని బాలాజీ గుట్టపై ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటిని అందించడానికి విజయ్‌నగర్ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు పవార్ సదానందరరా విరాళం అందజేశారు. ఎండలు అధిక ఉండడంతో భక్తులు తాగునీటి ఇబ్బందులు రాకుండా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాథోడ్ సీకేందర్, చౌహాన్ మహేందర్, దిలిప్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కైలాస్‌నగర్: ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌక్‌లో గల తమ సంఘ భవనం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్ అన్నారు. ఇందులో భాగంగా పట్టణ అధ్యక్షుడిగా షేక్ అస్లమ్‌ను నియమించడం జరిగిందన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని 49 వార్డుల్లో కమిటీలను పూర్తి చేసి బూత్‌స్థాయి కమిటీలను వేయడం జరుగుతుందన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న అనిల్‌కుమార్

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా గుంత



సిరికొండ: మండలంలోని పొన్న గ్రామ సమీపంలోని ఇచ్చోడ వెళ్లే రోడ్డులో వంతెన పక్కన గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో వాహదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు గుంతకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: ఆర్‌అండ్‌బీ ఏఈ, సిరికొండ, ఫోన్: 94935 55560

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలిచే సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర వైఫల్యాలను వివరించాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, అష్రఫ్, సాజిదొద్దీన్, సలీమ్, స్వరూపరాణి, మమత, శివకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

జైనథ్: కుల, మతాలకు అతీతంగా గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం మండలంలోని నిరాలలో పర్ధాన్ కులస్తుల ఆరాధ్య దైవం భీంసేన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పంచ్ సునంద ప్రభాకర్, చౌదరి సురేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ భూములను దోచుకుంటున్నారు’

ఆదిలాబాద్: మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను దోచుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి ఆరోపించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరి లక్ష్మినగర్‌లో అక్రమంగా ఇంటి నెంబర్లను కేటాయించారనే వివాదం నేపథ్యంలో సంబంధిత స్థలాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని, ఇందుకు మున్సిపల్ అధికారులు సహకరిస్తూ సమర్థిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ప్రశ్నిస్తే మున్సిపల్ వైస్ చైర్మన్ దురుసుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం అనేది శాశ్వతం కాదని, బీజేపీ అధికారంలోకి వస్తే వారి కబ్జాలను బయటపెట్టి, పేదలకు పంచుతామన్నారు. బీజేపీ నాయకులపై బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు. ఆమె వెంట నాయకులు గంగ్రత్ మహేందర్, ఘటిక క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న చిట్యాల సుహాసినిరెడ్డి

పేదలకు అండగా ‘స్మైల్ సొసైటీ’



వృద్ధుడికి దుస్తులు పంపిణీ చేస్తున్న సభ్యులు

- అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం
- పేదల శుభకార్యాలకు చేయూత
- ఆదర్శంగా సొసైటీ సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: ఆయన ఏజెన్సీ గ్రామంలోని సన్నకారు యువ రైతు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత ఏడాది కిందట స్మైల్ సొసైటీని ఏర్పాటు చేశాడు. ఆదిలాబాద్ రూరల్ మండలం వాన్‌వాట్ గ్రామానికి చెందిన యువరైతు కేమ శ్రీకాంత్ 30 మంది సభ్యులతో స్వచ్ఛంద సంస్థకు శ్రీకారం చుట్టాడు. జైనథ్, బేల, ఆదిలాబాద్‌తో పాటు బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 300 మంది సభ్యులతో సొసైటీ కొనసాగుతోంది.

సేవా కార్యక్రమాలు ఇలా..

కరోనా సమయంలో కేమ శ్రీకాంత్ రక్తహీనతతో బాధపడుతున్నాడు. ఆ సమయంలో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు అండగా నిలువాలని ఆకాంక్షించుకున్నాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో సంస్థను ఏర్పాటు చేసి అప్పటి నుంచి దశల వారీగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. పేదలు, నిస్సహాయ పరిస్థితిలో ఉన్నవారికి అన్నదానం చేయడం, రక్తహీనతతో బాధపడుతున్న ఆదివాసీ గిరిజనులకు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం చేపడుతున్నారు. సొసైటీని ఏర్పాటు చేసిన ఏడాదిలోనే సుమారు 500 మందికి రక్తదానం చేశాడు. అనాథ పిల్లలను గుర్తించి, ఆశ్రమాల్లో చేర్పించడం, అత్యవసర పరిస్థితుల్లో సొంత డబ్బులతో అంబులెన్స్ సౌకర్యం కల్పించడం, వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు చేపడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం

స్మైల్ సొసైటీ ప్రారంభంలో పట్టణంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టేవారు. గత 30 వారాల నుంచి ప్రతీ ఆదివారం ఉదయం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో పేదలు, నిస్సహాయులు రోగుల సహాయకులకు అన్నదానం చేస్తూ.. అండగా నిలుస్తున్నాడు. తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధులకు సంబంధించి పేదలు నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి స్మైల్ సొసైటీ వారు 24/7 అందుబాటులో ఉంటారు. సభ్యులు స్వయంగా రక్తదానం చేసి, తమ మిత్రులు కూడా రక్తదానం చేసేవిధంగా ప్రోత్సహిస్తున్నారు.